VISION BHARATH REPORTER
విభారే
VIBHARE TELUGU DAILY
విలేఖరులు కావలెను
గత నాలుగు సంవత్సరాల నుండి వెలువడుతున్న "విభారే" తెలుగు దిన పత్రికకు కర్నూలు జిల్లాలోని అన్ని మండలాల వారీగా అనుభవజ్ఞులైన రిపోర్టర్లు కావలెను.
ఆసక్తిగలవారు వెంటనే సంప్రదించగలరు.
ఆవుల విజయభాస్కర్ రెడ్డి
ఎడిటర్ అండ్ పబ్లిషర్.
MOBILE:
9494498787,9440232308.

# విభారే
తెలుగు దినపత్రిక
VIBHARE TELUGU DAILY

ఆవుల పుల్లారెడ్డి సేవా సమితి
ఆవుల విజయభాస్కర్ రెడ్డి
9440232308,9494498787

PUBLISHED FROM KURNOOL ఎడిటర్ : ఆవుల విజయ భాస్కర రెడ్డి ఆదివారం 28-01-2024 సంపుటి : 06 సంచిక : 139 పేజీలు : 8 వెల : రూ 3-00

## దుష్టచతుష్టయం.. గజదొంగల ముఠాతో ఇక సమరమే: సీఎం జగన్



విశాఖపట్నం: చంద్రబాబుకు ఒంటరిగా పోటీ చేసే ధైర్యం లేదని.. అందుకే దత్తపుత్రుడిని వెంట వేసుకుని తిరుగుతున్నాడంటూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దుయ్యబట్టారు.భీమిలి నియోజకవర్గం సంగివలసలో ఎన్నికల శంఖారావం సభలో ఆయన మాట్లాడుతూ, గత ఎన్నికల్లో వచ్చిన 23 స్థానాలు కూడా టీడీపీకి రావని.. 175 స్థానాల్లో పోటీ చేసేందుకు కూడా వారికి అభ్యర్థులు లేరన్నారు.చేసిన మంచిని నమ్ముకునే .. మీ బిడ్డ ఎన్నికలకు వెళ్తున్నాడు. మరో 75 రోజుల్లోనే ఎన్నికలు. అబద్ధానికి, నిజానికి మధ్య జరుగుతున్న యుద్ధం ఇది. గతంలో చంద్రబాబు 10 శాతం హామీలు కూడా నెరవేర్చలేదు. మనం మేనిఫెస్టో లోని ప్రతి హామీని నెరవేర్చాం. ఇచ్ఛాపురం నుంచి కుప్పం వరకు చంద్రబాబు చేసిందేమీ లేదన్నారు. 14 ఏళ్ల చంద్రబాబు పాలనలో మంచి చేయాలనే ఆలోచన లేదని.. ఎందుకంటే చంద్రబాబు అండ్ కో పెత్తందార్లు కాబట్టి.. చంద్రబాబు సీఎంగా ఉంటే ఏ గ్రామం బాగుపడదని సీఎం ధ్వజమెత్తారు."ప్రజలే .. నా స్టార్ క్యాంపెయినర్లు. పేదల భవిష్యత్ మారాలంటే.. జగనే గెలవాలని చెప్పండి. ప్రపంచంతో పోటీ పడేలా మీ పిల్లలు చదవాలంటే.. జగన్ గెలవాలని చెప్పండి. ప్రతి నెలా ఒకటో తేదీన పెన్షన్ రావాలంటే.. జగన్ గెలవా లని చెప్పండి. పేదలకు నాణ్యమైన వైద్యం అందాలంటే.. జగన్ సీఎం అవ్వాలని చెప్పండి. రైతు భరోసా, ఇన్ పుట్ సబ్సిడీ అందాలంటే .. మీ జగన్ సీఎంకావాలనిచెప్పాలన్నారు" మీరు వేసే ఓటు.. పేదరికం నుంచి బయటకు తీసుకొచ్చే ఓటు అని చెప్పండి. ఎన్నికల ముందు ప్రతిపక్షా లు మోస పూరిత హామీలు ఇస్తాయి. మీ బిడ్డకు అబద్దాలు చెప్పడం.. మోసాలు చేయడం తెలియదు. మీ బిడ్డ చెప్పాడంటే.. చేస్తాడంతే. ఈ యుద్ధానికి నేను సిద్ధం.. మీరు సిద్ధమా ?. ఒంటరి పోరాటానికి నేను సిద్ధం.. మీరు సిద్ధమా ?. దుష్టచతుష్ట యాన్ని.. గజదొంగల ముఠాని ఓడించడానికి మీరు సిద్ధమా.? వచ్చే రెండు నెలలు నెలలు మీరు సైన్యం మీడి యాలో చేసే దుష్ప్రచా రాన్ని తిప్పి కొట్టాలి. మన టార్గెట్ 175 కు 175 అసెంబ్లీ , 25 కు 25 ఎంపీ స్థానాలు గెలవడమే"అనిసీఎం స్పష్టం చేశారు.

## బీహార్ పరిణామాల నేపథ్యం




### అమిత్‌షా తెలంగాణ పర్యటన రద్దు ప్రకటన విడుదల చేసిక కిషన్ రెడ్డి

హైదరాబాద్,జనవరి27 : కేంద్ర హోంమంత్రి అమిత్ షా తెలంగాణ పర్యటన వాయిదా పడింది. ఈ మేరకు కేంద్రమంత్రి, తెలంగాణ బీజేపీ చీఫ్ కిషన్‌రెడ్డి ఓ ప్రకటనను విడుదల చేశారు. ఆదివారం అమిత్ షా రావాల్సి ఉండగా బీహార్ పరిణామాల నేపథ్యంలో వాయిదా వేసుకున్నారు. పార్లమెంట్ ఎన్నికలపై కమలం పార్టీ సీరియస్ ఫోకస్ పెట్టింది. అందులో భాగంగా ఆదివారంబీజేపీ అగ్రనేత అమిత్ షా తెలంగాణలో పర్యటించి ఒకే రోజు మూడు సభల్లో పాల్గొనాలని నిర్ణయించారు. అయితే కొన్ని అత్యవసర పనుల వల్ల అమిత్ షా పర్యటన రద్దు అయ్యింది. దీంతో అమిత్ షా పాల్గొనాల్సిన కరీంనగర్, మహబూ బ్‌నగర్, హైదరాబాద్ సమావేశాలు వాయిదా పడిన్లట్లైంది. బీహార్‌లో తాజా రాజకీయ పరిణామాలతో అమిత్ షా టూర్ రద్దు అయినట్లు సమాచారం. త్వరలోనే అమిత్ షా తెలంగాణ పర్యటన ఉంటుందని బీజేపీ వర్గాలు చెబుతున్నాయి. ం కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఆదివారం రాష్ట్రానికి రావాల్సి ఉంది. కానీ బిహార్ లో జరుగుతున్న రాజకీయ పరిణామాలతో తెలంగాణలో అమిత్ షా పర్యటన రద్దు చేసుకున్న ట్లు తెలుస్తోంది. కొన్ని అత్యవసర పనుల వల్ల రాష్ట్రంలో అమిత్ షా పర్యటన వాయిదా పడినట్లు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. కరీంనగర్, మహబూబ్ నగర్,హైదరాబాద్ సమావేశాలు వాయిదా వేసినట్లు ఓ ప్రకటనలో వెల్లడించారు. బిహార్ రాజకీయ పరిస్థితుల కారణంగా అమిత్ షా రేపటి తెలంగాణ పర్యటన రద్దు చేసుకున్నట్లు పార్టీ వర్గాల సమాచారం. రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం లోని కొంగరకలాన్ గ్రామంలో రాష్ట్ర వ్యాప్తంగా అన్ని మండలాల పార్టీ అధ్యక్షులతో అమిత్ షా సమావేశం ఉంటుందని ఎ÷-లాన్ చేశారు. అయితే తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల తర్వాత తొలిసారి అమిత్ షా రాష్ట్రానికి వస్తున్నారు. మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో ముఖ్యంగా ఉత్తర తెలంగాణలో బీజేపీ మంచి ఫలితాలను సాధించింది. 8 స్థానాల్లో గెలవడమే కాకుండా మరో 18 స్థానాల్లో రెండో స్థానంలో నిలిచింది. దీంతో బీజేపీ బాగా బలపడుతోందని హైకమాండ్ అంచనాకు వచ్చింది. ఈ క్రమంలో పార్టీ నేతకు దిశానిర్దేశర చేయాలని అనుకుంటున్నారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో పార్టీ నేతలు వర్గ పోరాటానికి దిగడంతో పార్టీ ఎక్కువగా నష్టపోయింది. సీనియర్లు అందరూ ఓడిపోవడానికి వర్గ పోరాటమే కారణమని భావిస్తున్నారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల కోసం.. బీజేపీ హైకమాండ్ ఢిల్లీలో ఓ వార్ రూం సిద్ధం చేసింది.

## విజయవాడ వేదికగా టెక్నికల్ టెక్స్‌టైల్స్ కాన్ఫరెన్స్

### నేషనల్ టెక్నికల్ టెక్స్‌టైల్స్ మిషన్ లో భాగంగా చేనేత, జౌళి శాఖ ప్రతిష్టాత్మక నిర్వహణ: సునీత వ్యవసాయ వ్యర్థాలతో తయారు చేయబడిన ఉపయోగకర ఉత్పత్తుల ప్రదర్శన ఎంఎం నాయక్





విజయవాడ జనవరి 27 (ఆంధ్రరేఖ ప్రతినిధి) భారత ప్రభుత్వ నేషనల్ టెక్నికల్ టెక్స్‌టైల్స్ మిషన్ లో భాగంగా చేనేత జౌళి శాఖ ప్రతిష్టాత్మకంగా నిర్వహించే టెక్నికల్ టెక్స్‌టైల్స్ కాన్ఫరెన్స్ కు ఆంధ్రప్రదేశ్ వేదిక కానుంది. జనవరి 29వ తేదీన విజయవాడలో ఈ సదస్సు జరగనుండగా ఇండియన్ టెక్నికల్ టెక్స్‌టైల్స్ అసోసియేషన్‌కు ఆంధ్రప్రదేశ్ చేనేత జౌళి శాఖ నిరంతర సహకారం అందిస్తూ కార్యక్రమ నిర్వహణలో ప్రత్యేక చొరవ చూపుతోంది. నిశిత పరిశీలనతో కూడిన ప్యానెల్ చర్చలు, ప్రత్యేక వస్త్ర ప్రదర్శనతో కూడిన ఈ ఒకరోజు సదస్సు సాంకేతిక వస్త్రాలలో స్థిరమైన ఆవిష్కరణలకు కేంద్ర బిందువుగా మారనుందని రాష్ట్ర పరిశ్రమల శాఖ ముఖ్య కార్యదర్శి (చేనేత, జౌళి) కె.సునీత తెలిపారు.ప్యానల్ స్పీకర్లుగా దేశవ్యాప్తంగా ఉన్న పరిశ్రమ ప్రముఖులు వ్యవహరిస్తున్నారన్నారు. వృత్తాకార ఆర్థిక వ్యవస్థ వ్యూహాలు, జియోటెక్ టెక్స్‌టైల్స్ ద్వారా ఆంధ్రప్రదేశ్ వాతావరణాన్ని తట్టుకోగల మౌలిక సదుపాయాలను నిర్మించడం, అగ్రోటెక్ సొల్యూషన్‌లను పెంచడం, సాంకేతిక టెక్స్‌టైల్స్ రంగంలో భవిష్యత్తు పోకడలు, అవకాశాలను గుర్తించడం వంటి కీలకమైన అంశాలను ఈ సమావేశంలో ప్రస్తావించనున్నారని సునీత వివరించారు. ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి, పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్, పరిశ్రమలు, మౌలిక సదుపాయాలు, పెట్టుబడులు, వాణిజ్యం, సమాచార సాంకేతిక శాఖ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ సహా పలువురు ప్రముఖులు ఈ సదస్సుకు హాజరవుతున్నారని చేనేత, జౌళి శాఖ కమిషనర్ ఎంఎం నాయక్ తెలిపారు. జౌళి రంగంలో నూతన ఆవిష్కరణలు, సుస్థిరతను పెంపొందించడంలో ప్రభుత్వ నిబద్ధతను నొక్కిచెప్పే ఈ కార్యక్రమం రూపకల్పన చేసామన్నారు.వివిధ సంస్థల సిఇఓలు వస్త్ర తయారీదారులు, ఇంజనీర్లు, డిజైనర్లు, విధాన రూపకర్తలు, ప్రభుత్వ ప్రతినిధుల కోసం రూపొందించబడిన ఈ సదస్సు పరస్పర జ్ఞాన మార్పిడికి ఉపకరిస్తుందని నాయక్ వివరించారు. ఇక్కడి ప్రదర్శనలో అత్యాధునిక సాంకేతిక వస్త్ర పురోగతిని అన్వేషించవచ్చుని, పరిశ్రమను మరింత స్థిరమైన భవిష్యత్తు వైపు నడిపించే ఆవిష్కరణలను ప్రదర్శిస్తారని సునీత పేర్కొన్నారు. వినూత్న ప్రదర్శనలో అరటి ఫైబర్, జూట్, ఉన్ని, ఇతర వ్యవసాయ వ్యర్థాలతో తయారు చేయబడిన ఉపయోగకర ఉత్పత్తులను కూడా ప్రదర్శిస్తారు. ఆంధ్ర ప్రదేశ్ ప్రధానంగా వ్యవసాయ ఆధారితమైనది కాబట్టి, వ్యవసాయ వ్యర్థాలను నూలు, ఫాబ్రిక్, కార్డ్‌బోర్డ్ మొదలైన ఉపయోగకరమైన ఉత్పత్తులకు మార్చడంపై ఈ సదస్సు ఉపయుక్తమైన సమాచారానికి వేదికగా నిలవనుంది.

## ఏపీలో దూకుడు పెంచిన వైఎస్ షర్మిల..

### వైసీపీ, టీడీపీపై మాటల తూటాలు..




విజయవాడ, (ఆంధ్రరేఖ. ప్రతినిధి) తెలంగాణలోవైఎస్ఆర్టీపీ స్థాపించి కాంగ్రెన్?లో విలీనం చేసి ఏపీ పీసీసీగా బాధ్యతలుచేపట్టిన వైఎస్‌షర్మిలరాజకీయంగాదూకుడు ప్రదర్శిస్తు న్నారు.పదునైన మాటలు, నికాసైన కార్యాచరణతో ముందుకు సాగుతున్నారు. ఇప్పటికే జిల్లాల వారీగా పర్యటనలు మొదలు పెట్టేశారు. ఈ తరుణంలో వైసీపీ నేతలు షర్మిల గతంలో చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నారు. ఈసందర్భంగావారి మాటలకు తనదైన తూటాలను ఎక్కుపెడు తున్నారు షర్మిల. తాజాగా వైసీపీ నేతలపై కీలక వ్యాఖ్యలు చేశారు. తనపై ముప్పేట దాడిచేస్తున్నారనిఆరోపించారు. వైసీపీని భుజాన వేసుకుని పనిచేశానన్నారు. నారక్తం, చెమట ధారపోశానని గతాన్ని గుర్తుచేశారు. ఇక్కడ ఎవరూ భయపడరు యుద్ధానికి మేము రెడీ.. మీరు రెడీనా అంటూ గట్టి కౌంటర్ ఇచ్చారు. ఏపీలో ప్రత్యేక హోదా రావాలి.. పోలవరం పూర్తికావాలన్నారు. రైతులకు రుణమాఫీ చేయాలి. అందుకే రాజన్న బిడ్డగా ముందుకు వచ్చానని చెప్పుకొచ్చారు .గుండ్లకమ్మ ప్రాజెక్టుకు మెయింటెన్స్ చేసే దిక్కు కూడా లేకుండా పోయిందని విమర్శిం చారు. టీడీపీ, వైసీపీ నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్లే ప్రాజెక్టు గేట్లు కొట్టుకుపోయాయని ఆరోపించారు. వైయస్ఆర్ ఆశయాలను చేస్తున్నారని ప్రశ్నించారు. వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో వైయస్ఆర్ లేరన్నారు. ఇది జగన్ పార్టీ ప్రజలను పట్టించుకోని పార్టీ అంటూ సంచలన కామెంట్స్ చేశారు.

## కులగణనపై స్పందించిన పవన్ కళ్యాణ్..

### 12 ప్రశ్నలతో లేఖ విడుదల..

విజయవాడ, జనసేన అధినేత పవన్ కళ్యాణ్, టీడీపీతో పొత్తులో ఉన్న విషయం తెలిసిందే. అయితే మరో రెండు నెలల్లో ఏపీలో ఎన్నికలు ఉన్న వేళ అధికారపార్టీపై పలు కీలక విమర్శలు, ఆరోపణలు చేస్తూ ముందుకు సాగుతున్నారు జనసేనాని.ఈ క్రమంలోనే ఏపీలో కులగణన ప్రక్రియ పొలిటికల్ విమర్శలకు దారితీసింది. ఏపీలో జరుగుతున్న కుల గణనను తప్పుబట్టారు జనసేనపార్టీ అధినేత. కులగణన ప్రక్రియపై పవన్ కల్యాణ్ పలు ప్రశ్నలు సంధించారు. ఎన్నికల వేళ కుల గణన ఎందుకు అని ప్రశ్నించారు. మొత్తం 12 ప్రశ్నలకు సీఎం జగన్ మోహన్ రెడ్డి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.ఈమేరకు సీఎం జగన్ కు లేఖ రాశారు పవన్. కులగణన చేపట్టడం వెనుక రాజకీయ ప్రయోజనాలు దాగి ఉన్నాయన్నారు. ప్రక్రియకు కారణాలు వివరిస్తూ గెజిట్ నోటిఫికేషన్ ఎందుకు విడుదల చేయలేదు? ఆర్టికల్ 21 ప్రకారం వ్యక్తిగత గోప్యత, భద్రత, స్వేచ్ఛను హరించడం ఈమేరకు ఎక్స్ లో ఏపీ సీఎం జగన్‌కి.. పీఎం వోకు ట్యాగ్ చేశారు పవన్. బిహార్ ప్రభుత్వం చేసిన కుల గణనపై సుప్రీంకోర్టు తీర్పు రాకముందే మీ స్వీయ ప్రయోజనాలకు ఎందుకు ప్రజాధనాన్ని వృథా చేస్తున్నా రు? అని క్వశ్చన్ చేశారు పవన్.



## త్వరలోనే కేబినేట్ విస్తరణ

### కసరత్తు చేస్తున్న సిఎం రేవంత్ మంత్రివర్గంలోకి కోదండరామ్ చేరిక ఖాయం

హైదరాబాద్,జనవరి27 ): నాలుగు ఎమ్మెల్సీల ఎన్ఇనక ముగియడంతో ఇప్పుడు కేబినేట్ విస్తరణపై సర్వత్రా చర్చ మొదలయ్యింది. గవర్నర్ కోటాలో ఇద్దరు ఎంపికయ్యారు. ఎమ్మెల్యే కోటాలో ఇద్దరు ఎన్నికలయ్యారు. దీనికితోడు కొన్ని మంత్రి పదవులు కూడా ఖాళీగా ఉన్నాయి. దీంతో ఈ నలుగురిలో ఇద్దరు మంత్రి పదవులకు అర్హులన్న విషయం చర్చ సాగుతోంది. ప్రధానంగా తెలంగాణ ఉద్యమకారుడు కోదండరామ్ ను తోణం కేబినేట్‌లోకి తీసుకునే అవకాశం కనిపిస్తోంది. ఖాళీగా ఉన్న విద్యాశాఖను ఆయనకు అప్పగించే అవకాశం ఉంది. ఈ క్రమంలో తెలంగాణ నూతన విద్యా శాఖ మంత్రిగా ప్రొఫెసర్ కోదండరాం నియమితులయ్యే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. మలి దశ తెలంగాణ ఉద్యమ సమయంలో క్రియాశీలకంగా వ్యవహరించిన ఆయనకు రేవంత్ సర్కార్ గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీగా అవకాశం కల్పించింది. ఈ క్రమంలో త్వరలోనే ఆయనకు కాంగ్రెస్ అధిష్టానం ఈ పదవి అప్పగించే ఆలోచన చేస్తున్నట్లు సమాచారం. దీనిపై కొద్ది రోజుల్లోనే స్పష్టత వచ్చే అవకాశం ఉంది. రాష్ట్ర మంత్రి వర్గ విస్తరణ పార్లమెంట్ ఎన్నికల కంటే ముందే చేపట్టాలని సీఎం రేవంత్ రెడ్డి అధిష్టానానికి విన్నవించినట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో ఎవరెవరికి మంత్రి పదవులు కేటాయించాలనే దానిపైనా సీఎం సూచనల మేరకు కాంగ్రెస్ పెద్దలు దృష్టి సారించినట్లు సమాచారం. ప్రభుత్వ (మిగతా 2లో )



## కెసిఆర్ ప్రమాణానికి ముహూర్తం ఖరారు

### ఫిబ్రవరి 1న ఎమ్మెల్యేగా ప్రమాణస్వీకారం



హైదరాబాద్,జనవరి27 :తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ప్రమాణ స్వీకారానికి ముహూర్తం ఖరారైంది. ఫిబ్రవరి 1వ తేదీన ఎమ్మెల్యేగా కెసిఆర్ గజ్వేల్ ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేయనున్నారు. స్పీకర్ ఛాంబర్‌లో ఆయన ప్రమాణం చేస్తారు. మొననటి అసెంబ్లీ ఎన్నికల్లో ఆయన గజ్వేల్ నుంచి ఎన్నికయ్యారు. తుంటి ఎముక శస్త్ర చికిత్స కారణంగా కేసీఆర్ ఇప్పటి వరకు ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేయలేదు. ఇప్పుడు కాస్త కోలుకోవడంతో అసెంబ్లీకి వచ్చేందుకు సిద్ధమయ్యారు. ఫిబ్రవరి 1వ తేదీన మంచిరోజు కావడంతో.. అసెంబ్లీ స్పీకర్ చాంబర్‌లో ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఇటీవల జరిగిన తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో కేసీఆర్.. కామారెడ్డి, గజ్వేల్ నుంచి ఎమ్మెల్యేగా పోటీ చేసిన విషయం తెలిసిందే. అయితే, కామారెడ్డిలో అనూహ్యంగా ఆయన ఓటమిపాలయ్యారు. గజ్వేల్ నుంచి మూడోసారి ఎమ్మెల్యేగా గెలుపొందారు. ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ ఘోర పరాజయం చెందగా.. కాంగ్రెస్ విజయఢంకా మోగించింది. దీంతో తెలంగాణలో బీఆర్ఎస్ ప్రభుత్వం దిగిపోయి..

# సంపాదకీయం

ఆదివారం 28-01-2024

## ఎంపిల పోరాటానికి ఇదే చివరి అవకాశం !

పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు సోమవారం నుంచి జరుగబోతున్నాయి. ఇంతకాలం విభజన సమస్యల మిన్నకున్న తెలుగు ఎంపిలు ఇక ఎంతమాత్రం ఉపేక్షించరాదు. ఖచ్చితంగా కేంద్రాన్ని నిలదీయాల్సిందే. అవసరమైతే ఉమ్మడిగా ముందుకు కదలాలి. పార్టీలకు అతీతంగా ఎంపీలంతా ఏకం కావాలి. సోమవారం నుంచి సమావేశాలు జరుగబోతున్న తరుణంలో తెలుగు రాష్ట్రాల ఎంపిలు తమ రాష్ట్రాల సమస్యలపై గళం విప్పాల్సి ఉంది. విపక్షాలు కూడా సమస్యలను చర్చించడానికి పార్లమెంట్‌లో అవకాశాలు వచ్చినా వదులు కుని, గొడవలకు ప్రాధాన్యం ఇస్తున్నారు. సమస్యను సమస్యగా చర్చించడంలో కాంగ్రెస్, కమ్యూనిస్టులు పూర్తిగా విఫల మయ్యారు. పార్లమెంటులో సమస్యలను ప్రస్తావించడం కన్నా గొడవ చేసి వాయిదా వేయించడంలోనే కాలం గడుపుతున్నారు. కనీసం ఈ పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల్లో అయినా దేశం, ప్రజలు ఎదుర్కొంటున్న అనేకానేక సమస్యలపై సమగ్ర చర్చకు పట్టుబట్టాలి. అందుకు అనుగుణంగా వాతావరణం సృష్టించుకోవాలి. ఇంతకాల ఏదో ఒక విధంగా తప్పించుకుంటున్న తీరు ఇప్పుడు ఇక చెల్లబోదు. ఎన్నికల సీజన్‌లో ప్రజల ముందుకు వెళ్లబోతున్న తరుణంలో పార్లమెంటులో సమస్యలను చర్చించాల్సిన అవసరం ఉంది. ఇంతకాలం మొహం చాటేసినా చెల్లింది. ఇక చెల్లదన్న విషయం పాలక, విపక్ష పార్టీలు గుర్తించాలి. బిజెపి కూడా ఇంకెంతోకాలం మభ్యపుచ్చే మాటలతో ప్రజలను మోసగించలేదు. రాష్ట్ర విభజన పక్రియపై కాంగ్రెస్‌ను విమర్శిస్తూ వచ్చిన మోడీ..సమస్యలు మాత్రం పట్టించుకోవడం లేదు. కాంగ్రెస్ పరువు తీయాలన్న లక్ష్యాన్ని ఎంచుకున్నరే తప్ప తెలుగు రాష్ట్రాల సమస్య లు మాత్రం పరిష్కారం కావడం లేదు. రాష్ట్ర విభజనను కాంగ్రెస్ ప్రజాస్వామిక పద్దతిలో చేయలేదన్న భావన ఉంటే.. సమస్యలను ఏ విధంగా పరిష్కరించారో..చెప్పుకునేందుకు మోడీకి, బిజెపికి కూడా ఏమీ లేదు. ఎందుకంటే ఎపికి ఒక్కటంటే ఒక్క ప్రయోజనం కూడా చేకూరలేదు. చర్చకు తావులేకుండా అహం కారంతో నాటి కాంగ్రెస్ వ్యవహరించిందని మోదీ వాదనగా ఉంది. విశాఖ ఉక్కు, బయ్యారం ఉక్కు, కడప ఉక్కులపై నిర్మొహమాటంగా తేల్చాలి. కృష్ణా జలాలలపైనా పంచాయితీ తేల్చాలి. గత తొమ్మిదన్నరేళ్లుగా అనేక సమస్యలు ఉన్నా వాటిని చర్చించడం లేదు. విభజన పక్రియ ఇరు రాష్ట్రాల మధ్య వైషమ్యాలు పుట్టించింది. ఇది ఎవరూ కాదనలేని నిజం. ఇప్పటికీ నష్టం చేస్తున్నదని..ఎపి ప్రజలు వాపోతున్నదీ కూడా నిజమే. సానుభూతికన్నా సమస్యల పరిష్కారం ముఖ్యమన్న ధోరణిలో ప్రజలు ఉన్నారు. విభజన తరవాత ఉభయ తెలుగు రాష్ట్రాల ప్రజలు మానసికంగా స్థిరపడి పోయారు. ఎవరికి వారు బతుకుతున్నారు. ఈ స్థితిలో ప్రజల మధ్య వైషమ్యాలు సృష్టించేలా కాకుండా ప్రధాని మోడీ సమస్యలను పరిష్కరించే పెద్దరికం తీసుకోవాలి. ఏ పనిచేసినా అది ఈ దేశ భవిష్యత్ కోసమే అని గుర్తించాలి. కేంద్రం విభజన హామీలను నెరవేర్చడం లేదన్న ఆగ్రహంతో ఉన్న ప్రజలకు సమాధానం చెప్పాల్సిన బాధ్యత కేంద్రంపై ఉంది. బిఆర్ఎస్ ఎంపిలు గళం విప్పుతారని పార్లమెంటరీ సమావేశంలో కెసిఆర్ తెలిపారు. ఎపిలో అధికార వైసిపి పట్టించుకోక పోయినా విపక్షాలు సమస్యలపై నిలదీస్తున్నారు.మోడీ తీరుపై తీవ్ర నిరసనలు వ్యక్తం అవుతున్నాయి. రాజకీయాలకు అతీతంగా అన్ని పార్టీలు మోడీపై విమర్శల దాడికి పూనుకున్నాయి. తిరుపతి పుణ్యక్షేత్రంలో మోదీ ఎన్నికల ప్రసంగంలో ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా ఇస్తానని ప్రమాణం చేసినా నెరవేర్చ లేదు. సరికాదా రకరకాల విన్యాసాలు చేశారు. కడప ఉక్కు సంగతి పక్కన పెడితే ఉన్న విశాఖ ఉక్కును తుక్కుగా అమ్మడానికి సిద్దం అయ్యారు. ఇది నిజంగానే ప్రజలకు ఆగ్రహం తెప్పించే విషయం. ఉద్యమం ద్వారా సాధించుకున్న విశాఖ ఉక్కును అమ్మకానికి పెట్టడం ప్రజల సెంటిమెంట్‌ను దెబ్బకొట్టడమే. అమరావతి ఉద్యమం సాగుతున్న వేళ వారికి కనీస స్వాంతన చేకూర్చే ప్రయత్నం చేయలేదు. ఆదానీ,అంబానీ లాంటి వారికి మాత్రమే మోదీ అండగా ఉంటున్నారన్న భావన ప్రజల్లో బాగా బలపడిపోయింది. పేదలను నిరుపేద లుగా మార్చేస్తున్నారన్న విమర్శలకు మీడియా ద్వారా బాగా ప్రాచుర్యం వస్తోంది. పలు ప్రభుత్వరంగ సంస్థలను అమ్మకానికి పెట్టడం, వాటిని సక్రమంగా నిర్వహించలేక చేతులెత్తేయడం..నీరవ్ మోడీ, విజయ్ మాల్యా లాంటి వారిని దేశం దాటించడం వంటి వాటిపైనా ప్రజలకు అనుమానాలు ఉన్నాయి. ఇవన్నీ మోడీ నేతృత్వంలో జరిగినవే అన్న భావనా ఉంది. అయితే అనేక బిల్లులను మోడీ కూడా అలాగే చేశారు. పెరుగు తన్న నిత్యావసర ధరలు, పెట్రలో ధరలు, గ్యాస్ ధరలు, ఇంటి నిర్మాణ ధరలు.. జిఎస్టీ వాతలు వంటి వాటి ప్రభావం ఎంత తీవ్రంగా ఉన్నాయో అనుభవిస్తున్న ప్రజలకు మాత్రమే తెలుసు. పార్లమెంట్ సమావేశాల్లో వాటిగురించి ప్రస్తావించకుండా ఉండేందుకు బిజెపి ముఖ్యంగా మోడీ ఎన్నో ఎత్తుగడలు వేస్తున్నారన్న భావన ప్రజల్లో ప్రబలుతోంది. నిజానికి మోడీ వచ్చాక ఓ బృహత్తర భారతం ఆవిష్కృతం అవుతుందని అంతా భావించారు. ప్రధానంగా సామాన్యులు చాలా ఆశ పడ్డారు. కానీ జరిగింది అందుకు పూర్తి భిన్నంగా ఉంది. ఢిల్లీలో కూర్చుని తీసుకుంటున్న నిర్ణయాల కారణంగా సామాన్యులు అతలాకుతలం అవుతున్నారు. అచ్ఛేదిన్‌కు నిర్వచం లేకుండా పోయింది. కేవలం కొందరి స్వార్థం కోసం, కొందరి ప్రయోజనాల కోసం 90శాతం భారతీయులు ఇబ్బందులు పడుతున్నా.. మోడీ ఏనాడూ దానిపై చర్చించడంలేదు. పోరాటాలు చేస్తే తప్ప మోడీ దిగిరాడని ఉమ్మడి ఎపి ఎంపిలు కూడా గుర్తించాలి. తమ స్వార్థ రాజకీయాలను పక్కన పెట్టి పార్లమెంట్ వేదికగా ప్రజా సమస్యలపై పోరాటం చేయాలి. రాష్ట్ర బిజెపి నేతలు కూడా విమర్శలు, ఎదురుదాడి విధానాలు, అధికారమే లక్ష్యంగా పనిచేసే పద్దతిని వీడాలి. విభజన సమస్యలపై పార్టీలో అంతర్గతంగా చర్చజరగడం లేదు. అయినా ఈ దేశాన్ని ఉద్ధరించే మహానుభావుడన్న రీతిలో మోడీని సోషల్ మీడియా వేదికగా పొగడ్తలతో ముంచెత్తే ప్రచారంలో బిజెపి నేతలు పోటీపడుతున్నారు.

# శ్రీమతి వైయస్ షర్మిలమ్మ కర్నూలు పర్యటనను విజయవంతం చేయండి

**కర్నూలు, నంద్యాల జిల్లాల కాంగ్రెస్ అధ్యక్షులు కే బాబురావు జే లక్ష్మీ నరసింహ యాదవ్**




ఈనెల 29వ తేదీ సోమవారం సాయంకాలం 3 గంటలకు ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు శ్రీమతి వైయస్ షర్మిలమ్మ గారు ఉమ్మడి కర్నూలు జిల్లా కాంగ్రెస్ కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశమునకు విచ్చేయుచున్నందున కర్నూలు నంద్యాల జిల్లాల కాంగ్రెస్ నాయకులు, పిసిసి సభ్యులు, జిల్లా కాంగ్రెస్ కార్యవర్గ సభ్యులు 14 నియోజకవర్గాల కోఆర్డినేషన్ కమిటీ సభ్యులు రెండు జిల్లాల మండల కాంగ్రెస్ అధ్యక్షులు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అనుబంధ సంస్థలు, కాంగ్రెస్ కార్యకర్తలు అభిమానులు ఈ కార్యక్రమంలో విరివిగా పాల్గొని ఈ కార్యక్రమమును విజయవంతం చేయవలసిందిగా ఉమ్మడి కర్నూలు జిల్లాల అధ్యక్షులు కే బాబు రావు గారు జే లక్ష్మీ నరసింహయాదవ్ గారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమమునకు సిడబ్ల్యుసి సభ్యులు ఎన్ రఘువీరా రెడ్డి గారు, సిడబ్ల్యూసి శాశ్వత ఆహ్వానితులు గిడుగు రుద్రరాజు గారు, ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెస్ వ్యవహారాల ఇన్చార్జి శ్రీ మాణిక్యం ఠాగూర్ గారు, ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ జాతీయ కన్వీనర్ కొప్పుల రాజుగారు, పిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ మస్తాన్ వలీ గారు మాజీ కేంద్ర మంత్రులు మరియు మిగతా సీనియర్ నాయకులు హాజరవుతున్నారనిఈ కార్యక్రమం ముందుగా నంద్యాల చెక్ పోస్ట్ నుండి సి క్యాంపు కలెక్టరేట్ రాజవిహార్, ఆనంద్ టాకీస్, ఇందిరా గాంధీ నగర్, సీతారాం నగర్, వెంకటరమణ కాలనీ మీదుగా తనీష్ ఫంక్షన్ హాల్ వరకు ర్యాలీ ఉంటుందని అనంతరం తనిష్క్ ఫంక్షన్ హాల్ నందు ఉమ్మడి కర్నూలు జిల్లా కాంగ్రెస్ కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశము జరుగునని ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం ఏమనగా వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించుకోవాలని రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని కచ్చితంగా అధికారంలోకి తీసుకురావడం కోసం నాయకులకు కార్యకర్తలకు దిశా నిర్దేశం చేయుట కొరకు షర్మిలమ్మ గారి పర్యటన ఉన్నదని నాయకులు ఇచ్చే సందేశాన్ని గ్రామస్థాయిలో ప్రచారం చేయాలని నాయకులకు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీని ఏ విధంగా అభివృద్ధి చేయాలి, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టి ప్రజల ముందు ఉంచాలని తెలియజేశారు. అనంతరం పిసిసి ఉపాధ్యక్షులు ఎం సుధాకర్ బాబు గారు మాట్లాడుతూ ఎన్నికల ముందు జగన్మోహన్ రెడ్డి గారు 25 మంది ఎంపీలను గెలిపిస్తే మోడీ మెడలు వంచి ప్రత్యేక హోదా తీసుకువస్తానని చెప్పి ఇప్పుడేమో మోడీ ముందు మెడలు వంచి నిల్చునే పరిస్థితి దాపురించిందని మోడీ చెప్పిన ఎలాంటి బిల్లుకైనా కళ్ళు మూసుకొని తల ఊపాల్సిందేనని ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో పీసీసీ ప్రధాన కార్యదర్శి దామోదర్ రాధాకృష్ణ డిసిసి ఉపాధ్యక్షులు బి బతుకన్న రియాజుద్దీన్ డిసిసి ప్రధాన కార్యదర్శులు షేక్ నవీన్ సత్యనారాయణ గుప్త రాష్ట్ర మైనార్టీ సెల్ ఉపాధ్యక్షులు కొత్తపేట మున్న, సిటీ మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ ఖాజా హుస్సేన్ డిసిసి కార్యదర్శి ఎజాజ్ అహ్మద్, జిల్లా మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి ఖాద్రి పాషా కాంగ్రెస్ నాయకులు వెంకట రాముడు మొదలగు వారు పాల్గొన్నారు.

## పరుష పదజాలంతో దూషించిన జిల్లా కలెక్టర్ ను విధుల నుంచి వెంటనే తొలగించాలి - ఎన్.హెచ్.ఆర్.సి డిమాండ్




పల్నాడు జిల్లా గురజాల నియోజకవర్గం పిడుగురాళ్ల పట్టణంలో పల్నాడు జిల్లా నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ జిల్లా కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో పల్నాడు జిల్లా నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ అధ్యక్షులు తాళ్లూరి సౌరిబాబు మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా భారత్ పాకిస్థాన్ బోర్డర్లో తమ ప్రాణాలు సైతం లెక్కచేయకుండా ఎన్నో సేవలు అందించిన రాజుపాలెం మండలం రెడ్డిగూడెం గ్రామానికి చెందిన బోర్డర్ సెక్యూరిటీ ఫోర్స్ జవాన్ బెల్లంకొండ సతీష్ అనే వ్యక్తి కొన్ని సంవత్సరాలుగా భారత్ పాక్ మధ్య జరుగుతున్న యుద్ధాల్లో వీరోచితంగా పోరాడి పాకిస్తాన్ తీవ్రవాదులను హతమార్చడం జరిగిందని. అందులో భాగంగా పుల్వామా ఘటనకు సంబంధించి దాడులు జరగగా ఆ ఘటనలో కొన్ని అను బాంబులకు సంబంధించిన ప్రాణవాయువులు అతని శరీరంలో ఉండిపోవటంతో బోర్డర్ సెక్యూరిటీ ఫోర్స్ వారు అతనికి 78% డిసబులిటీగా ప్రకటించి స్వదేశానికి పంపడం జరిగిందని. అతనికి ప్రభుత్వపరంగా ఐదు ఎకరాలు స్థలము అదే విధంగా మూడు సెంట్లు భూమిని ఇవ్వమని రాష్ట్ర ప్రభుత్వం వారికి ఎన్నో అర్జీలు పెట్టుకుంటూ ఆఫీసులు చుట్టూ తిరిగిన అతనికి గతంలో ఉన్న అధికారులు మరియు ప్రస్తుతము ఉన్న జిల్లా కలెక్టర్ లోతోటి శివశంకర్,రాజుపాలెం మండలం డిటి నలిని 2006 నుంచి 2024 అనగా నేటి వరకు అతనికి న్యాయం చేయలేదని. అధికారుల నిర్లక్ష్యం వల్ల విసుకుపోయిన రాజుపాలెం మండలం రెడ్డిగూడెం గ్రామానికి చెందిన బోర్డర్ సెక్యూరిటీ ఫోర్స్ జవాన్ సోల్జర్ పల్నాడు జిల్లా నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ వారిని సంప్రదించడం జరిగిందని. ఈ విషయం పై పల్నాడు జిల్లా నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ సభ్యులు పల్నాడు జిల్లా కలెక్టర్ లోతోటి శివశంకర్ ను,రాజుపాలెం మండలం డిటి నలిని వివరణ కోరగా మొదటగా సానుకూలంగా స్పందించిన వీరు బెల్లంకొండ సతీష్ కు ఇస్తానన్న స్థలమును ఓసి కులానికి చెందిన వారు ఆక్రమించుకోవడం జరిగిందని వారికి పట్టా క్యాన్సిల్ చేసి వారంలో బెల్లంకొండ సతీష్ కు రెండున్నర ఎకరాలు ఇస్తానని కలెక్టర్ హామీ ఇవ్వడం జరిగిందని. ఒక వారం ఆగి వస్తే మీకు పట్టా మంజూరు చేస్తామని హామీ ఇచ్చిన కలెక్టర్ లోతోటి శివశంకర్ ను తదుపరి మరల వెళ్లి అడగగా అది ఇంతకుముందు వేరే వారు పట్టా చేయించుకోవడం జరిగిందని అది క్యాన్సిల్ చేయడం జరగదని. మాట మార్చడంతో బెల్లంకొండ సతీష్ కు ఇంకా న్యాయం జరగదా సార్ అని ఒక మాట అడిగినందుకు పల్నాడు జిల్లా కలెక్టర్ లోతోటి శివశంకర్ పల్నాడు జిల్లా నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ అధ్యక్షులు తాళ్లూరి సౌరిబాబును, బోర్డర్ సెక్యూరిటీ ఫోర్స్ జవాన్ అయిన బెల్లంకొండ సతీష్ ను పరుష పదజాలంతో ఇష్టానుసారంగా తిట్టడం జరిగిందని. ఒక జిల్లా కలెక్టర్ గా ఉన్న మీరు ఈ విధంగా మాట్లాడడం సరైన పద్ధతి కాదని చెప్పినా లెక్కచేయకుండా పరుష పదజాలంతో తిట్టి వెళ్లడం జరిగిందని. దేశం కోసం ప్రాణాలర్పించడానికి సిద్ధమైన జవాన్ కి ఇలా అన్యాయం చేస్తూ న్యాయం చేయకపోతే సామాన్య మానవులకు ఏ విధంగా న్యాయం జరుగుతుందని ప్రశ్నించారు. తక్షణమే జిల్లా కలెక్టర్ లోతటి శివశంకర్ ఆర్మీ జవాన్ కి న్యాయం చేయాలని లేని పక్షంలో దేశవ్యాప్తంగా,రాష్ట్రవ్యాప్తంగా,జిల్లావ్యాప్తంగా నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ కమిటీ సభ్యులందరూ సుప్రీంకోర్టు,హైకోర్టును ఆశ్రయించి కలెక్టర్ పై తగు చర్యలు తీసుకునే విధంగా చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పల్నాడు జిల్లా నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ గౌరవాధ్యక్షులు వర్ల ఆదామ్,ప్రధాన కార్యదర్శి బోడెపూడి షాలెం రాజు,ఆర్గనైజింగ్ సెక్రటరీ ఏనుపోగు యోబు, జాయింట్ సెక్రెటరీ నెమలికంటి శ్రీను,పబ్లిక్ ఆర్గనైజింగ్ సెక్రటరీ నడికుడి వెంకటేశ్వరరావు, ఉపాధ్యక్షులు వర్ల వెంకటేశ్వర్లు,పట్రా బ్రహ్మం,జిల్లా కోఆర్డినేటర్ బి.మరియబాబు,గురజాల నియోజకవర్గం అధ్యక్షులు నాయిని కోటి,పెదకూరపాడు నియోజకవర్గం అధ్యక్షులు రామచంద్రపు కోటి,సత్తెనపల్లి పట్టణ ప్రధాన కార్యదర్శి చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు

## సోమవారం వరసిద్ధి వినాయక స్వామికి సంకష్టహర చతుర్థి వ్రతం..

విభారె న్యూస్ జనవరి 27 కర్నూలు (జిల్లా ప్రతినిధి). 29-01-2024 సోమవారంశ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారికి సంకష్టహర చతుర్థి వ్రతం జరుగును.స్వామివారికి ఉదయం పంచామృతాభిషేకము ,10 గంటలకు విద్యా గణపతి హోమంసాయంకాలము చంద్రోదయం న సంకష్టహర చతుర్థి వ్రతము జరుగునుఅభిషేకం 200 /-విద్యా గణపతి హోమం 3500 /-సంకటహర చతుర్థి వ్రతం 200 /-హోమ సంకల్పం 116 /- సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లుప్రహ్లాద శర్మ 8985806794 దేవాలయం ఫోన్ పే గూగుల్ పే నెంబరు:8896123777

# లంచం లేనిదే ముద్ద దిగని పెద్దిరెడ్డి

**ఉదయం ఇసుక, మధ్యాహ్నం మైన్స్, రాత్రి ఇరిగేషన్ ప్రాజెక్టులు**

**పీలేరు సభలో ఘాటు విమర్శలు చేసిన చంద్రబాబు**

తిరుపతి,జనవరి27 : మంత్రి పెద్దిరెడ్డికి లంచం లేనిదే ముద్ద దిగదని...పీలేరులో 'రా.. కదలిరా' పేరుతో నిర్వహించిన బహిరంగ సభలో టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిపై తారాస్థాయిలో విరుచుకుపడ్డారు. వైసీపీ ప్రభుత్వంలో ఒక్క మంచి మంత్రి కూడా లేదని ఆగ్రహం వ్యక్తం చేసిన ఆయన.. పదవుల కోసం సొంత కార్యకర్తల నుంచే లంచం తీసుకుంటున్న మంత్రి ఒకడు ఉన్నాడని, అతడే పెద్దిరెడ్డి అని ఆరోపణలు చేశారు. ఈ పాపాల పెద్దిరెడ్డి అన్నంకి బదులు ఇసుకే తినేటట్లు ఉన్నాడంటూ వ్యంగ్యాస్త్రాలు సంధించారు. ఉదయం ఇసుక, మధ్యాహ్నం మైన్స్, రాత్రి ఇరిగేషన్ ప్రాజెక్టులు.. ఇలా అన్నింటిలోనూ ఆ మంత్రి అవినీతికి పాల్పడుతున్నాడని సంచలన వ్యాఖ్యలు చేశారు. ఒకప్పుడున్న బకాసురుడ్ని ఈ పాపాల పెద్దిరెడ్డి మించిపోయాడని నిప్పులు చెరిగారు. తన దయాదాక్షిణ్యాల వల్లే పెద్దిరెడ్డి ఇప్పటివరకూ గెలిచాడని చంద్రబాబు వ్యాఖ్యానించారు. పోలీసులను అడ్డం పెట్టుకొని ఒక శిఖండి నాయకుడిలా అవతరించాడని.. అసలు అతను ఒక నాయకుడేనా? అని ప్రశ్నించారు. ప్రాజెక్టులో అవినీతిని ప్రశ్నించినందుకు గాను 600 మంది పైన తప్పుడు కేసులు పెట్టించాడని.. అందులో విద్యార్థులతో పాటు ముసలివాళ్లు కూడా ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పాపాల పెద్దిరెడ్డి పోలీసులు లేకుండా ఇంట్లో నుంచి బయటికి కూడా రాలేదని దుయ్యబట్టారు. ఎన్నికల తర్వాత పెద్దిరెడ్డికి అధికారం ఉండదని.. చేసిన తప్పులకి అతడ్ని శిక్షించే బాధ్యత తనదేనని మాటిచ్చారు. సైకోని నమ్ముకుని చేసిన అరాచకాలకు సమాధానం చెప్పక తప్పదన్నారు. టీడీపీ అంటే ఏంటో, తానంటే ఏంటో చేసి చూపిస్తానని చంద్రబాబు హెచ్చరించారు. అంతకుముందు.. సీఎం జగన్ రెడ్డికి కూడా చంద్రబాబు స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. వైసీపీకి ఎన్నికల్లో పోటీకి అభ్యర్థులే లేరని, కానీ జనం సిద్ధం అంటూ జగన్ చెప్తున్నారని అన్నారు. జగన్ ఎంత సిద్ధమయ్యాడో తెలీదు కానీ.. అతడ్ని ఓడించడానికి జనం సిద్ధంగా ఉన్నారని ఉద్ఘాటించారు. జగన్.. నిన్ను ఇంటికి పంపడానికి అన్నదాతలు, నిన్ను తరిమి కొట్టడానికి యువత, నీ అహంకారాన్ని అణచివేయడానికి ఉద్యోగులంతా సిద్ధంగా ఉన్నారన్నారు. ఈసారి వచ్చేది కురుక్షేత్ర యుద్ధమని.. ఈ యుద్ధానికి తాము కూడా సిద్ధంగా ఉన్నామని చంద్రబాబు ఛాలెంజ్ చేశారు.

# కొత్త జిల్లాలతో తీరని సమస్యలు

**కనీస రహదారికినోచుకోని పల్లెలు**

ఆదిలాబాద్,జనవరి27 : ఉమ్మడి జిల్లావ్యాప్తంగా అనేక గ్రామాల ప్రజలు నేటికీ రహదారి సౌకర్యానికి నోచుకోవడం లేదు. మంచినీటి కోసం గిరిజన గ్రామాలు అల్లాడుతున్నాయి. కొత్త జిల్లాల ఏర్పాటు వల్ల సమస్యలు దూరం కాలేదు. జిల్లాలను పునర్వ్యవస్థీకరించే ముందు ప్రజల అవసరాలను కూడా దృష్టిలో పెట్టుకోవాల్సి ఉంది. గత బిఆర్ఎస్ ప్రభుత్వం జిల్లాను ఏర్పాటు చేసినా సమస్యలను మాత్రం పరిష్కరించలేకపోయింది. నేటికీ అనేక గ్రామాలకు కాలిబాటలు కూడా లేవు. దీంతో ఇతర గ్రామాలకు వెళ్లడానికి నానా ఇబ్బందులు పడుతున్నారు. అత్యవసర సమయంలో ఇతర గ్రామాలకు వెళ్లాలన్నా, పంటలను విక్రయిద్దామన్నా కొండలను ఎక్కి దిగాల్సి వస్తుంది. రహదారి, తాగునీరు సౌకర్యం లేక తీవ్ర అవస్థలు పడుతున్నారు. కొత్తగా ఏర్పడ్డ ఈ జిల్లాలో సమస్యలు గుర్తించి వాటిని పరిష్కరించాలని స్థానిక గిరిజన సంఘాలు కోరుతున్నాయి. అనేక గిరిజన గ్రామాల్లో నేటికీ విద్యుత్ సౌక్యం లేకుండా పోయింది. ఇలాంటి గ్రామాల్లో అభివృద్ధి మాటెలా ఉన్నా అక్కడికి చేరుకోవడానికి దారులు కూడా లేవు. గిరి ప్లలెలకు రహదారి, విద్యుత్తు సౌకర్యం కల్పించ డానికి కృషి చేయాలని ఆదివాసీలు కోరుతున్నారు.

ఆయా గూడాల్లోని గ్రామాల్లో నేటికీ బోరు మాత్రమే ప్రజల నీటి అవసరాలను తీరుస్తోంది. అనేక గ్రామాల్లో ఇప్పటికీ చెలిమెలు, వాగు నీటితోనే గొంతు తడుపుకొంటున్నారు. గిరిజనుల గ్రామాల్లో కనీస మౌలిక సదుపాయాలు కరవయ్యాయి. ప్రధానంగా అంటువ్యాధులు ప్రబలే ప్రమాదంతో పలుచోట్ల గ్రామీణులు నాటు వైద్యాన్ని ఆశ్రయిస్తున్నారు. దట్టమైన అడవుల్లో, మొనదేలిన రాళ్ల మధ్య నడుస్తూ బతుకుపోరాటం చేస్తున్నారు.

# బీజేపీ ఎంపీని కొనియాడిన కాంగ్రెస్ ఎమ్మెల్యే..

## తిరిగి ఎన్నుకోవాలని ప్రజలకు పిలుపు



బెంగళూరు: బీజేపీ ఎంపీని కాంగ్రెస్ సీనియర్ ఎమ్మెల్యే కొనియాడారు. ఆయన మంచి పనులు చేస్తున్నారని మెచ్చుకున్నారు. తిరిగి ఎన్నుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు. తన వ్యాఖ్యలతో కాంగ్రెస్ పార్టీకి ఇబ్బందికర పరిస్థితి తెచ్చారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న కర్ణాటకలో ఈ సంఘటన జరిగింది. మాజీ సీఎం బీఎస్ యడియూరప్ప కుమారుడు, బీజేపీ ఎంపీ బీవై రాఘవేంద్ర మంచి పనులు చేస్తున్నారని కాంగ్రెస్ సీనియర్ ఎమ్మెల్యే షామనూరు శివశంకరప్ప కొనియాడారు. శివమొగ్గలో గురుబసవశ్రీ పురస్కారం అందుకున్న ఆయన, బీజేపీ ఎంపీ రాఘవేంద్రను మళ్లీ ఎన్నుకోవాలని స్థానిక ప్రజలను కోరారు. 'శివమొగ్గ జిల్లాలో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని గమనించా. మీరు మంచి ఎంపీని ఎన్నుకున్నారు. ప్రజలు మళ్లీ ఆయనను ఎన్నుకోవాలి. జిల్లా మరింత అభివృద్ధి చెందాలి. బీవై రాఘవేంద్ర వంటి లోక్‌సభ సభ్యులు ఉండటం మీ అదృష్టం. అన్ని పనులు జరుగాలి. అభివృద్ధి చేస్తున్న వారికే ప్రజలు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలి' అని ఆధ్యాత్మిక సదస్సులో అన్నారు. కాగా, కాంగ్రెస్ సీనియర్ ఎమ్మెల్యే శివశంకరప్ప వ్యాఖ్యలపై బీజేపీ ఎంపీ రాఘవేంద్ర స్పందించారు. తన రాజకీయ జీవితంలో అత్యంత పవిత్రమైన రోజులలో ఇది ఒకటని అన్నారు. 'శివశంకరప్ప నా అభివృద్ధి పనులను అభినందించడం నేను వందేళ్లు పూర్తి చేసుకున్నట్లుగా భావిస్తున్నా. సమగ్రాభివృద్ధికి మరింత కృషి చేస్తా. నాపై ఆయనకు ఉన్న నమ్మకాన్ని నిలబెట్టుకోవాలని సంకల్పించా. శివమొగ్గ లోక్‌సభ నియోజక వర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తా' అని అన్నారు.

# మాజీ ఎమ్మెల్యే మచ్చేందర్ సేవలు మరువలేనివి : ఎమ్మెల్యే తలసాని



హైదరాబాద్ : కంటోన్మెంట్ మాజీ శాసన సభ్యుడి మచ్చేందర్ రావు మృతి పట్ల మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్‌సంతాపం వ్యక్తం చేశారు. నిన్న అనారోగ్యంతో మృతి చెందిన మచ్చేందర్ రావు అల్వాల్ లోని నివాసానికి వెళ్లి భౌతిక కాయాన్ని శనివారం సందర్శించి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కంటోన్మెంట్ మొదటి ఎమ్మెల్యేగా మచ్చేందర్ రావు(96) నియోజకవర్గ అభివృద్ధికి, ప్రజలకు అందించిన సేవలు మరవలేనివని అన్నారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సంతాపం, సానుభూతిని తెలిపారు.

# తెలంగాణ మహిళలకు గుడ్ న్యూస్.. ఆ బస్సుల్లోనూ ఉచిత ప్రయాణం

తెలంగాణ, జనవరి 27: మేడారం జాతర సందర్భంగా ప్రత్యేక బస్సుల్లో మహిళల నుంచి కూడా ఛార్జీలు వసూలు చేయాలన్న ఆర్టీసీ ఎండీ సజ్జనార్ ప్రతిపాదనను డిప్యూటీ సీఎం, ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క తిరస్కరించారు. రాష్ట్ర బడ్జెట్‌కు సంబంధించి భట్టి, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ఆర్టీసీ ఉన్నతాధికారులు ఇటీవల సమావేశమయ్యారు. ఈ సందర్భంగా సజ్జనార్ మాట్లాడుతూ.. వచ్చే మేడారం జాతర సందర్భంగా తిరిగే ప్రత్యేక బస్సుల్లో మహిళల నుంచి టిక్కెట్లు తీసుకుంటే సంస్థ ఆదాయం పెరుగుతుందని ప్రతిపాదించారు. దీనిపై భట్టి స్పందిస్తూ.. ఇది సరికాదని, మహిళలకు ఉచిత ప్రయాణాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ కొనసాగించాలని స్పష్టం చేశారు. మేడారం మాత్రమే కాకుండా ఏ జాతర సమయంలోనూ మహిళల నుంచి ఛార్జీలు తీసుకోవద్దని ఆదేశించారు. ఫిబ్రవరి 18 నుంచి 25 వరకు జరిగే మేడారం జాతరకు ప్రత్యేకంగా 6000 బస్సులను నడపాలని ఆర్టీసీ నిర్ణయించింది. ఒక్క హైదరాబాద్ నుంచే 2 వేల బస్సులు నడుపుతున్నారు. ఆసియాలోనే అతిపెద్ద గిరిజన జాతరకు కౌంట్‌డౌన్ షురూ అయింది. కోట్లాదిమంది భక్తుల నమ్మకానికి ప్రతిరూపం? మేడారం సమ్మక్క సారక్క జాతర ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి పెట్టింది కొత్త ప్రభుత్వం. స్థానిక ఆదివాసీ బిడ్డ సీతక్క మంత్రి కావడం, అదే జిల్లాకు చెందిన కొండా సురేఖ దేవాదాయ మంత్రిగా చార్జ్ తీసుకోవడం? ఈ రెండు స్పెషాలిటీల ప్రభావం ఈసారి మహా జాతరపై స్పష్టంగా కనివించబోతోంది.



వందకోట్లకు పైగా ఖర్చయ్యే జాతర కోసం ప్రభుత్వం ఇప్పటికే 70 కోట్లు మంజూరు చేసింది. ఈసారి జాతరకు ఐదు రాష్ట్రాల నుంచి కోటీ 50 లక్షల మంది భక్తులు వస్తారన్నది అంచనా. వీఐపీలు, ప్రజాప్రతినిధులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఉండాలంటే జాతర నిర్వహణలో పోలీసులదే కీలక పాత్ర. పైగా.. .మావోయిస్టు యాక్షన్ టీమ్‌తో ముప్పు ఉన్న నేపథ్యంలో భద్రతా ఏర్పాట్లు కట్టుదిట్టం అయ్యాయి. మేడారం జాతరకు వెళ్తే భక్తులకు ప్రత్యేక బస్సులు నడుపుతున్నట్లు శుభవార్త చెప్పింది తెలంగాణ ఆర్టీసీ. మహిళలకు ఉచిత ప్రయాణం కనుక భక్తుల రద్దీ పెరిగితే అదనపు సర్వీసులు కూడా సిద్ధం చేశారు. సో? కోట్లాదిమంది భక్తుల నమ్మకానికి ప్రతిరూపం, కోరిన కోర్కెలు తీర్చే కొంగుబంగారం? మేడారం జాతర.. తెలంగాణ కుంభమేలా? మరికొద్ది రోజుల్లో సాక్షాత్కారం.

# విద్యార్థుల నుంచి నిరసన సెగ..

## కేరళ గవర్నర్‌కు భద్రత పెంపు

కేరళ రాష్ట్రంలో ఉద్రిక్త పరిస్థితులు చోటు చేసుకున్న విషయం తెలిసిందే. శనివారం ఉదయం గవర్నర్ ఆరిఫ్ మహ్మద్ ఖాన్ కు నిరసన సెగ తగిలింది. యూనివర్సిటీ ఛాన్సెలర్ల నియామకానికి గవర్నర్ అడ్డుపుల్ల వేస్తున్నాడంటూ ఎస్ఎఫ్ఐ ఆందోళనకారులు కొల్లామ్‌లో గవర్నర్ కాన్వాయ్‌కి అడ్డుతగిలారు. దాంతో ఆగ్రహించిన గవర్నర్ కారు దిగి ఆందోళనకారుల వైపు దూసుకెళ్లారు. ఈ క్రమంలో పోలీసుల తీరును గవర్నర్ తీవ్రంగా తప్పుబట్టారు. ఈ ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. గవర్నర్ భద్రతను పెంచింది. రాజ్‌భవన్, గవర్నర్‌కు జెడ్ ప్లస్ భద్రత ను కల్పిస్తూ కేంద్ర హోం మంత్రిత్వ శాఖ నిర్ణయించింది. ఈ మేరకు ఆదేశాలు జారీ చేసింది. కేరళలో అక్కడి ప్రభుత్వానికి, గవర్నర్ ఆరిఫ్ మహ్మద్ ఖాన్‌కు మధ్య నెలకొన్న వివాదం రోజురోజుకు మరింత తీవ్రమవుతోంది.



శుక్రవారం 75వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన గవర్నర్ కేవలం 78 సెకన్‌లు మాత్రమే ప్రసంగించారు. ప్రభుత్వం ఇచ్చిన 60 పేజీల ప్రసంగాన్ని చదవకుండా పక్కనపడేశారు. దాంతో రాజ్‌భవన్‌లో జరిగిన ఎట్ హోమ్‌ను పినరయి విజయన్ సర్కారు బహిష్కరించింది. ఈ పరిణామాల నేపథ్యంలో శనివారం ఉదయం ఎస్ఎఫ్ఐ ఆందోళనకారులు కొల్లామ్‌లో గవర్నర్ కాన్వాయ్‌కి అడ్డుతగిలారు. యూనివర్సిటీ ఛాన్సెలర్ల నియామకానికి గవర్నర్ అడ్డుపుల్ల వేస్తున్నాడంటూ నల్లజెండాలు ప్రదర్శించారు. దాంతో ఆగ్రహించిన గవర్నర్ కారు దిగి ఆందోళనకారుల వైపు దూసుకెళ్లారు. దాంతో గవర్నర్ రక్షణగా పోలీసులు హ్యూమన్ షీల్డ్ ఏర్పాటు చేశారు. గవర్నర్‌ను తిరిగి కారులోకి రావాలని విజ్ఞప్తి చేశారు. కానీ గవర్నర్ అందుకు నిరాకరించారు. పోలీసుల వైఫల్యంవల్లే ఎస్ఎఫ్ఐ కార్యకర్తలు తన కాన్వాయ్‌కి అడ్డుతగిలారని మండిపడ్డారు. తన కాన్వాయ్ వెళ్లే మార్గంలో ఎస్ఎఫ్ఐ ఆందోళనకారులను ఎందుకు అనుమతించారని ప్రశ్నించారు. సీఎం కాన్వాయ్ వెళ్లే మార్గంలో ఇలాగే అనుమతిస్తారా..? అని నిలదీశారు. పోలీసుల తీరును నిరసిస్తూ అక్కడే రోడ్డు పక్కన ఉన్న చాయ్ దుకాణం ముందు బైఠాయించారు. ఆందోళకారులపై చర్యలు తీసుకునే వరకు తాను ఇక్కడి నుంచి కదిలేదే లేదని తేల్చిచెప్పారు. దాంతో పోలీసులు ఘటనకు సంబంధించి 12 మందిని అరెస్ట్ చేశామని గవర్నర్‌కు చెప్పారు. తన కాన్వాయ్‌కి 50 మందికి పైగా అడ్డుతగిలితే 12 మందినే ఎందుకు అరెస్ట్ చేశారని ఆయన ప్రశ్నించారు. మిగతా వాళ్ల సంగతేమిటని మండిపడ్డారు. ఆందోళనకారుల అరెస్ట్‌లకు సంబంధించి ఈఎఫ్ఐ కాపీలు చూపించాలని అన్నారు.

# 'దేవుడు కలలోకి వచ్చి.. ఇక్కడ ఆలయం కట్టమన్నాడు..' ఇద్దరు భక్తుల కోరిక.. కట్ చేస్తే.!

నిర్మల్ జిల్లా,జనవరి 27: భక్తుల పూనకాలతో ఆ ప్రాంతంలో ఒక్కసారిగా వాతవరణం వేడెక్కింది. 'అమ్మపలుకు.. జగదంబ పలుకు..' మాట వినకపోతే కష్టకాలం కొనితెచ్చుకున్నట్టే..ఇచ్చిన మాట నిలబెట్టుకోండంటూ పూనకాలతో ఊగిపోతూ ఆ ఇద్దరు భక్తులు చేసిన ఆందోళన ఉద్రిక్తంగా మారింది. అంతే అమ్మ ఆలయం నిర్మించి తీరాల్సిందే అంటూ భక్తులు, స్థానికులు పెద్ద ఎత్తున రోడ్డెక్కి నిరసనకు దిగారు. ముళ్ల కంచెలు రోడ్డుకు అడ్డంగా వేసి రోడ్డు దిగ్బందం చేశారు. అధికారులు వచ్చి ఆలయం నిర్మిస్తామంటూ హామీ ఇచ్చేంత వరకు ఆందోళన విరమించేది లేదంటూ తెగేసి తెలిపారు. పోలీసులు రంగ ప్రవేశం చేయడంతో ఆందోళనకు ఎండ్ కార్డు పడింది. పోచమ్మ ఆలయం కోసం పూనకాలతో సాగిన ఆందోళన నిర్మల్ జిల్లా కేంద్రంలో చోటు చేసుకుంది. నిర్మల్ జిల్లా కేంద్రంలోని సోఫీనగర్ నుంచి శాంతినగర్ వెళ్లే దారిలో వెలిసిన పురాతన పోచమ్మ ఆలయాన్ని పునర్ నిర్మించాలని కాలనీవాసులు నిరసనకు దిగారు. ఇద్దరు మహిళా భక్తులకు పూనకాలు రావడంతో స్థానికులు ఆందోళనకు గురయ్యారు. గత పాలకులు పోచమ్మ ఆలయాన్ని నిర్మిస్తామని హామీ




ఇచ్చి అమ్మనే మోసం చేశారంటూ పూనకాలతో ఊగిపోతూ నిరసన తెలపడంతో స్థానికులు అమ్మ.. శాంతించంటూ పూజలు చేశారు. అమ్మ శాంతించాలంటే వెంటనే ఆలయం నిర్మించాలని శిశసత్తులు తెలపడంతో స్థానికులు నిరసన బాట పట్టారు. అమ్మవారి ఆలయ భూములను కొందరు కబ్జా చేశారని, వెంటనే పోచమ్మ ఆలయ భూములను కబ్జా నుంచి విడిపించి.. ఆలయాన్ని ఘనంగా నిర్మించాలని శిశసత్తులు తెలపడంతో.. కాలనీవాసులు రోడ్డుపై బైటాయించి ఆందోళన చేపట్టారు. రహదారిపై రాళ్లు, ముళ్ళకంపలు పెట్టి నిరసన తెలపడంతో స్వల్ప ఉద్రిక్తతకు దారి తీసింది. రాకపోకలు నిలిచిపోవడంతో పాటు మరో వర్గం అభ్యంతరం తెలపడటంతో ఆందోళన తారస్థాయికి చేరింది. దీంతో సమాచారం అందుకున్న పోలీసులు భక్తులకు నచ్చచెప్పడంతో తాత్కాలికంగా ఆందోళన విరమించారు. అనంతరం భక్తులు మాట్లాడుతూ.. ఆలయ భూమిని కబ్జా చేశారని గతంలో సైతం ఆందోళనలు చేపట్టడం జరిగిందని.. భూమి యజమాని ఈ స్థలాన్ని ఆలయానికే ఇస్తామని చెప్పడంతో అప్పుడు ఆందోళన విరమించినట్లు పేర్కొన్నారు. అయితే ఇప్పటివరకు ఆలయ భూమి తిరిగి ఇవ్వకపోగా.. ఆలయ పునర్ నిర్మాణానికి అడ్డుపడుతున్నారని తెలిపారు. ఆలయాన్ని నిర్మించే వరకు తాము ఆందోళనలు విరమించేది లేదని హెచ్చరించారు.

# అవార్డు అందుకున్న ఆనందం తీరేలోపే అనంతలోకాలకు

అదిలాబాద్, జనవరి 27,ఆ ప్రభుత్వ ఉద్యోగి ఉత్తమ అధికారిగా అందరి మన్ననలు అందుకున్నారు. ప్రజలకు అందించిన ఉత్తమ సేవలకు గానూ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రభుత్వం పురస్కారం సైతం ప్రకటించింది. రిపబ్లిక్ డే రోజున కలెక్టర్ చేతుల మీదుగా అవార్డు అందుకున్న ఆయన ఆ ఆనందంలో ఉండగానే మృత్యువు కబళించింది. గుండెపోటుతో తీవ్ర అస్వస్థతకు గురై ప్రాణాలు కోల్పోయారు. పురస్కారం అందుకున్న గంటలోనే ఆ అధికారి హఠాన్మరణానికి గురి కావడం తోటి సిబ్బందిని కలచివేసింది. ఈ విషాద ఘటన ఆదిలాబాద్ జిల్లాలో జరిగింది. మంచిర్యాల జిల్లా సీసీసీ నస్పూరు పట్టణానికి చెందిన దివాకర్ (56) ఆదిలాబాద్ బల్దియాలో మేనేజర్ గా విధులు నిర్వర్తిస్తున్నారు. ఉత్తమ ఉద్యోగిగా ఎంపికైన ఆయన జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ మైదానంలో శుక్రవారం నిర్వహించిన గణతంత్ర వేడుకల్లో కలెక్టర్ రాహుల్ రాజ్ చేతుల మీదుగా ఉత్తమ అధికారిగా ప్రశంసా పత్రం అందుకున్నారు. అనంతరం పట్టణంలోని అంబికానగర్ లో గల తన ఇంటికి వెళ్లారు. మధ్యాహ్నం ఒంటి గంట ప్రాంతంలో గుండెపోటుతో తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే ఆస్పత్రికి తరలించగా.. అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. పుట్టినప్పటి నుంచి వైకల్యం కారణంగా వీల్ ఛైర్ కే పరిమితమైన ఆయనకు 2004లో ప్రభుత్వ ఉద్యోగం వచ్చింది. పదేళ్లకు పైగా ఆదిలాబాద్ బల్దియాలోనే విధులు నిర్వహిస్తూ.. అంచెలంచెలుగా ఎదిగి మేనేజర్ స్థాయికి చేరుకున్నారు. ఆయన కుటుంబం ఆదిలాబాద్ లోనే స్థిరపడగా.. భార్య నాగలక్ష్మి, కుమారుడు సాయి (సాఫ్ట్ వేర్ ఉద్యోగి), గిరిధర్ (ఆర్మీ ఉద్యోగి) ఉన్నారు. పురస్కారం స్వీకరించిన రోజే దివాకర్ మరణించడం అందరిలోనూ తీవ్ర విషాదాన్ని నింపింది. పురపాలక అధ్యక్షుడు జోగు ప్రేమేందర్, కమిషనర్ ఎ.శైలజ, బల్దియా అధికారులు, ఇతర సిబ్బంది ఆయన భౌతిక కాయానికి నివాళులు అర్పించారు. అటు, ఆదిలాబాద్ జిల్లా గుడిహత్నూర్ మండలం కొల్హారి గ్రామంలో శుక్రవారం విషాదం చోటు చేసుకుంది. భార్య ఆత్మహత్య చేసుకున్న రోజే భయంతో భర్త ఆత్మహత్యకు పాల్పడ్డాడు. గ్రామానికి చెందిన విజయ్ (24)తో మహారాష్ట్రకు చెందిన పల్లవి (22)కి గతేడాది మే నెలలో వివాహం జరిగింది. సంక్రాంతి పండుగకు పుట్టింటికి వెళ్లిన పల్లవి.. శుక్రవారం మధ్యాహ్నం అత్తగారింటికి వచ్చింది. కుటుంబ సభ్యులు వ్యవసాయ పనులు ముగించుకుని సాయంత్రం ఇంటికి వచ్చేసరికి పల్లవి పురుగుల మందు తాగి అపస్మారక స్థితిలో పడి ఉంది. దీన్ని గమనించిన కుటుంబీకులు ఆమెను వెంటనే రిమ్స్ కు తరలించగా.. అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. ఈ క్రమంలో తన భార్య మృతి పట్ల తనపై అపవాదు వస్తుందేమో అన్న భయంతో ఆమె భర్త విజయ్ శ్మశాన వాటికకు వెళ్లి పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. సమాచారం అందుకున్న పోలీసులు ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# 'జీవితం చాలా చిన్నది సర్..' పెళ్లయి ఏడాది తిరగకముందే ఆ భార్యాభర్తలు చేసిన పనికి.!



ఆదిలాబాద్ జిల్లా, జనవరి 27: 'జీవితం చాలా చిన్నది సర్.. భార్యాభర్తలిద్దరూ గొడవలు పడకుండా.. ఒకరికొకరు తోడుగా ఉంటూ.. జీవితాంతం ఆనందంగా ఉండాలని' కోరుకుంటూ ఉంటారు పెద్దలు. అయితే ఈ మధ్యకాలంలో చిన్న చిన్న గొడవలకు సైతం భార్యాభర్తలు క్షణికావేశంలో పెద్ద పెద్ద నిర్ణయాలు తీసుకుంటున్నారు. ప్రాణాలకు సైతం లెక్కచేయకుండా.. బలవన్మరణాలకు పాల్పడుతున్నారు. తాజాగా భార్యాభర్తలు బలవన్మరణానికి పాల్పడిన ఘటన ఆదిలాబాద్ జిల్లాలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. పెళ్లై ఏడాది తిరగక ముందే క్షణికావేశంలో తీసుకున్న నిర్ణయం నవ జంటను విగత జీవులుగా మార్చింది. ఆదిలాబాద్ జిల్లా గుడిహత్నూర్ మండలంలోని కొల్హారి గ్రామానికి చెందిన చోపాడే విజయ్‌కి.. పల్లవితో 8 నెలల క్రితం వివాహమైంది. శుక్రవారం భార్య పల్లవి క్షణికావేశంలో పురుగుల మందు తాగి ఆత్మహత్యకు యత్నించగా.. కుటుంబ సభ్యులు హుటాహుటిన ఆదిలాబాద్ రిమ్స్ ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ ఆమె శుక్రవారం రాత్రి మృతి చెందింది. ఇక భార్య మృతిని జీర్ణించుకోలేని భర్త విజయ్.. అదే రోజు ఆదిలాబాద్ పట్టణంలోని విమల్ గ్యాస్ ఏజెన్సీ సమీపంలో రాత్రి పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారం ఇవ్వడంతో రిమ్స్ ఆస్పత్రికి తరలించారు. విజయ్ అప్పటికే మృతి చెందినట్టు వైద్యులు తెలిపారు. భార్యభర్తలిద్దరూ ఒకే రోజు చనిపోవడంతో వారి గ్రామంలో విషాద చాయలు అలుముకున్నాయి. భార్యాభర్తల బలవన్మరణాలకు కుటుంబ కలహాలు కారణం కావొచ్చని అనుమానం వ్యక్తం చేస్తున్న పోలీసులు..ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# నితీష్ కుమార్ యూ టర్న్...

## కాంగ్రెస్, ఆర్జేడీ అలెర్ట్

పాట్నా, జనవరి 27 నితీశ్ కుమార్ మళ్లీ బీజేపీతో పొత్తు పెట్టుకుంటారన్న వార్తల నేపథ్యంలో ఆర్జేడీ,కాంగ్రెస్ అప్రమత్తమయ్యాయి. కీలక భేటీలకు పిలుపునిచ్చాయి. భవిష్యత్ వ్యూహాలపై చర్చించనున్నాయి. ముఖ్యంగా రాహుల్ గాంధీ నేతృత్వంలో కొనసాగుతున్న భారత్ జోడో న్యాయ్ యాత్ర బిహార్‌లో ఎంటర్ అవనున్న నేపథ్యంలో కీలక మార్పులు చేసే అవకాశాలున్నాయి. పబ్లిక్ మీటింగ్స్‌ని ఎక్కడెక్కడ నిర్వహించాలో పునరాలోచనలో పడింది కాంగ్రెస్ హైకమాండ్. ప్రస్తుతం అనుకున్న ప్రకారమైతే...కిషన్‌గంజ్, పుర్నియా, కటిహార్‌లో మీటింగ్స్ ఉన్నాయి. అయితే...నితీశ్ నిర్ణయాన్ని బట్టి వీటిలో ఏమైనా మార్పులు చేయాలా అనే ఆలోచనలో ఉంది కాంగ్రెస్. ఎప్పుడు ఏం జరుగుతుందో తెలియని పరిస్థితి ఉంది ప్రస్తుతం బిహార్‌లో. ఎప్పుడైనా నితీశ్ కుమార్ అధికారికంగా ఆ ప్రకటన చేసే అవకాశముంది. అందుకే ముందుగానే అప్రమత్తమవుతున్నాయి ఆర్జేడీ,కాంగ్రెస్ పార్టీలు. అటు జేడీయూ మాత్రం పక్కా ప్లాన్‌తోనే ఈ యూటర్న్ తీసుకుంటున్నట్టు తెలుస్తోంది. మరో ఆసక్తికరమైన విషయం ఏంటంటే...అప్పుడే క్యాబినెట్‌లో చేయాల్సిన మార్పులు, చేర్పులపైనా చర్చలు జరిగాయట. అసెంబ్లీ స్పీకర్‌గా ఎవరిని నియమించాలన్నదీ నిర్ణయించినట్టు తెలుస్తోంది. ఈ విషయంలో నితీశ్ కుమార్ చాలా తొందర పడ్డారని, అందుకే బీజేపీ చకచకా నిర్ణయాలు తీసుకోవాల్సి వచ్చిందనీ సమాచారం. అసలే సీట్ల పంపకాల్లో కాంగ్రెస్ పెద్దగా చొరవ చూపించలేదన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. కూటమిలోని నేతలే కాంగ్రెస్‌పై తప్పు నెట్టేస్తున్నారు. సమాజ్‌వాదీ పార్టీ చీఫ్ అఖిలేష్ యాదవ్ చేసిన వ్యాఖ్యలే ఇందుకు నిదర్శనం. కాంగ్రెస్ వల్లే కూటమిలో ఇన్ని చీలికలు వచ్చాయని కాస్త గట్టిగానే చెప్పారాయన. కానీ...ఇప్పటికే జరగాల్సిన నష్టం జరిగిపోయింది. పైగా ఇండియా కూటమికి తనను కన్వీనర్‌గా నియమించలేదని నితీశ్ కుమార్ అసహనంతో ఉన్నారని సమాచారం. కూటమిలో తనకు పెద్దగా ప్రాధాన్యత లేదని నితీశ్ భావించారని, అందుకే మళ్లీ బీజేపీ వైపు అడుగులు వేస్తున్నారన్న వాదనలూ గట్టిగానే వినిపిస్తున్నాయి. దీనికి తోడు బిహార్‌తో పాటు పలు రాష్ట్రాల్లో లోక్‌సభ ఎన్నికలకు సంబంధించిన వ్యూహాలపైనా కాంగ్రెస్‌తో సరిపడలేదని తెలుస్తోంది. ఇలా ఒకటికి ఒకటి తోడై ఆయనను కూటమికి దూరం చేశాయి. లోక్‌సభ ఎన్నికల ముందు ఎందుకీ రిస్కులు అనుకున్నారేమో..అందుకే వెంటనే సేఫ్‌గేమ్ మొదలు పెట్టారు నితీశ్ కుమార్. మళ్లీ బీజేపీతో కలిస్తే అని భావించినట్టు సన్నిహిత వర్గాలు చెబుతున్నాయి. బిహార్ ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ ఇండియా కూటమిని వీడిపోతున్నారన్న వార్తల నేపథ్యంలోనే సమాజ్‌వాదీ పార్టీ చీఫ్ అఖిలేశ్ యాదవ్ స్పందించారు. ప్రతిపక్ష కూటమి తరపున ఆయన బలంగా నిలబడి ఉంటే కచ్చితంగా ప్రధాని అయ్యే వారని జోష్యం చెప్పారు. ఓ ఛానల్‌కి ఇచ్చిన ఇంటర్వ్యూలో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు అఖిలేశ్. ప్రతిపక్ష కూటమిలోని కీలక నేతలందరికీ ప్రధాని అభ్యర్థిగా నిలబడే అర్హత ఉందని, కానీ ఆ పదవికి సరైన వ్యక్తి నితీశ్ కుమార్ మాత్రమేనని అన్నారు. ఈ కూటమి ఏర్పాటు చేయడంలో నితీశ్ కుమార్ కీలక పాత్ర పోషించారని గుర్తు చేశారు. ఆయన ఇలా యూటర్న్ తీసుకుంటారని అనుకోలేదని విచారం వ్యక్తం చేశారు.

# రోడ్డు ప్రమాదంలో రౌడీ షీటర్ మృతి

హైదరాబాద్,హైదరాబాద్ ఛాదర్ ఘాట్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన రోడ్డు ప్రమాదంలో కాచిగూడ కి చెందిన రౌడీ షీటర్ శ్రీకాంత్ సింగ్ మృతి చెందాడు. సవేరా హోటల్ సమీపం లో అతివేగంగా వచ్చి లారీ ని ఢీ కొట్టి లారీ చక్రాల కింద పడి మృతి చెందాడు. పోలీసులు లారీ డ్రైవర్ ని అదుపులోకి తీసుకున్నారు. వివరాల్లోకి వెళితే కాచిగూడ నివాసి శ్రీకాంత్ సింగ్ స్థానిక పోలీసు స్టేషన్ లో రౌడీ షీటర్ గా నమోదయ్యాడు. ఇతని పై సుల్తాన్ బజార్, లేక్ పోలీస్ స్టేషన్, చైతన్యపురి పోలీస్ స్టేషన్ లలో కేసులు ఉన్నాయి. మృతుడి కి సోషల్ మీడియా లో మంచి ఫాలోయింగ్ వుంది. రోడ్ల పై బైక్ స్టంట్స్ చేస్తూ వాటి వీడియోలను ఇన్స్టాగ్రాంలో అప్ లోడ్ చేస్తూ వుంటాడు. మృతదేహం వద్ద నుండి ఒక సెల్ ఫోన్, ఒక కత్తి ని స్వాధీనం చేసుకున్నారు.

## దశాబ్దల రోడ్డు కల సాకారంఎమ్మెల్యే ప్రత్యేక చొరవతోనే పనులు

__మాలపల్లి వయా పల్లెపాడు కోసిగి రోడ్డు పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే__






కోసిగి,జనవరి 27(విభారె న్యూస్) గత కొన్ని సంవత్సరాలుగా అధ్వాన్నంగా తయారైనా మాలపల్లి వయా పల్లెపాడు కోసిగి రోడ్డు కల నేడు సాకారం కాబోతుందని ఎమ్మెల్యే వై బాలనా గిరెడ్డి అన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ,గత తెలుగుదేశం ప్రభుత్వంలో తమ సొంత గ్రామాలకు నెరవేరని రోడ్డు జగనన్న ప్రభుత్వంలో ఇచ్చిన హామీకి కట్టుబడి మండల ఇంచార్జీ పి మురళీ మోహన్ రెడ్డితో కలిసి శనివారం ఎమ్మెల్యే వై బాలనాగిరెడ్డి భూమి పూజ చేసి ప్రారంభించారు. దాదాపు 4కోట్ల రూపాయలతో 9కిలోమీటర్ల మేర పనులను బిటిఆర్ కన్స్ట్రక్షన్ వారు నెల రోజుల వ్యవధిలో పూర్తి చేస్తారని అలాగే బెళగల్ కోసిగి రోడ్డు 6కిలోమీటర్ల మేర ప్యాచ్ వర్క్,జుమ్మలదిన్నె నుంచి ఉరుకుంద రోడ్డు 4కిలోమీటర్ల 3.40 కోట్ల రూపాయలతో యస్ఆర్ ఇడిఫియా వారు ఇప్పటికే పనులు ప్రారంభించడం జరిగిందని ఆయన తెలిపారు .ఇందులో అవినీతికి తావులే కుండా నాణ్యతలో రాజీపడ కుండా త్వరితగతిన పనులను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈకార్యక్ర మంలో రోడ్డు భవనాల శాఖ డిఈ నాగరాజు,ఏఈ విజయ నరేష్,యంపీపీ ఈరన్న, మహాంతేష్ స్వామి,షౌఖత్ అలీ,బుళ్ళి నరసింహులు, బసిరెడ్డి,దొడ్డి నర్సన్న,లంకారెడ్డి, రహీం,వీరన్న గౌడ్,మల్లికార్జున గౌడ్, ఉరుకుందప్ప,నర్సయ్య, కృష్ణరెడ్డి, కాంట్రాక్టర్జనార్ధన్,సైట్ సూపర్వైజర్ తదితరులు పాల్గొన్నారు.

## 31 వతేదిన మున్సిపల్ బడ్జెట్ సమావేశం

రవి చంద్రా రెడ్డి మున్సిపల్ కమిషనర్



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి జనవరి 27 :- మున్సిపల్ కౌన్సిల్ బడ్జెట్ సమావేశం ఈ నెల 31 వతేదిన జరగనున్న నేపథ్యంలో ప్రదాన బడ్జెట్ అజెండా సిద్దమయిం దని కమిషనర్ రవి చంద్రా రెడ్డి పేర్కొన్నారు. కమిషనర్ రవి చంద్రా రెడ్డిశనివారం మున్సిపల్ కార్యాలయం లో మాట్లాడుతూ నంద్యాల అభివృద్ధికి తగు విధంగా బడ్జెట్ నుపొందుపరచడంజరిగిందన్నారు. సమావేశానికి ప్రజా ప్రతినిధులు కౌన్సిలర్లు అధికారులు హజరు కావాలని కోరారు . బడ్జెట్ పత్రాలను ప్రజాప్రతినిధులకు కౌన్సిలర్లకు పంపించామని తెలిపారు

## నాటు సారా స్థావరాలు పైన పోలీసుల దాడి

విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి జనవరి 27-నంద్యాల జిల్లా ఎస్పీ కె. రఘువీర్ రెడ్డి ఆదేశాలమేరకు ఆత్మకూరు డిఎస్పి శ్రీనివాసరావు పర్యవేక్షణలో బ్రాహ్మణకొట్కూరు ఎస్సై నాగార్జున వారి సిబ్బందితో శనివారం కోళ్ల బాపురం గ్రామమునకు దగ్గర్లో ఉన్న ఫారెస్ట్ కొనేటెమ్మపల్లే గుట్టలో కావేటి హరిబాబు కోళ్లబాపురం గ్రామంలో . నాటు సారాయిని తయారు చేస్తూ ఉండగా బ్రాహ్మణ కొట్కూరు ఎస్సై నాగార్జున పట్టుకోవడం జరిగినది. సుమారు 13 డ్రమ్ములు,10 మట్టి కుండలు, 10 ప్లాస్టిక్ బింద లలో ఉన్న ఐడి మ్యానుఫ్యాక్చర్ సుమారు 2600 లీటర్లు బెల్లం ఊటను డెస్ట్రాయ్ చేయడమైనది. 30 లీటర్లు ఐడిని సీజ్ చేసి కేసు నమోదు చేసి రిమాండ్ కు పంపించడం జరిగిందన్నారు .నాటు సారా నిర్మూలనకు ఉన్నతాధికారుల ఆదేశాలతో అన్ని పోలీస్ స్టేషన్లో పరిధిలో విస్తృత తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని ఎవరైనా నాటుసారా తయారి, రవాణా, అమ్మకం చేసిన అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, పలుమార్లు కేసులలో పట్టుబడిన వారిపై చట్ట ప్రకారం పీడీ యాక్టు నమోదు చేయడం జరుగుతుందని జిల్లా ఎస్పీ గారు హెచ్చరించారు.



## కోసిగిలో అనుమానస్పద స్థితిలో వ్యక్తి మృతి



__కొట్టి చంపారని కుటుంబ సభ్యులు ఆరోపణ__

__గుండెపోటుతో మృతి చెంది ఉంటాడని పోలీసుల అనుమానం__

కోసిగి,జనవరి 27 (విభారె న్యూస్)మండల కేంద్రమైన కోసిగిలోని రైల్వే గేటు సమీపంలో ఉలిగయ్య వ్యవసాయ బావిదగ్గర వడ్డేగేరికి చెందిన వడ్డే రాముడు (40) అనే వ్యక్తి శనివారంనాడు అనుమానాస్పద స్థితిలో మృతి చెందాడు. మధ్యాహ్నం ఇంటి నుండి బహిర్భూమి కని వెళ్లి శవమై కనిపించాడు. వెంటనే ఇరుగుపొరుగు వారి సమాచారం మేరకు కుటుంబ సభ్యులు సంఘటన స్థలం చేరుకుని బోరుమని విలపించారు.ఇంటి నుండి బహిర్భూమి కని వచ్చిన తన భర్తను ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు కొట్టి చంపారని ఆరోపిస్తున్నారు.ముక్కులోను, చెవులలోను రక్తం వస్తుందని ఇది హత్యే నని ఆమె ఆరోపిస్తున్నారు.అయితే సంఘటన స్థలమునకు చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని పరిశీలించి ఇది హత్య కాదని,గుండెపోటు తో మరణించి ఉంటాడని అనుమానం వ్యక్తం చేస్తున్నారు.ఒంటి మీద కూడా ఎటు వంటి గాయాలు లేకపోవడంతో గుండెపోటుతో మరణించి ఉంటాడని అనుమానం వ్యక్తంచేశారు. ఏది ఏమైనప్పటికీ కుటుంబ సభ్యుల పిర్యాదు మేరకు హెడ్ కానిస్టేబుల్ ప్రభాకర్ వ్యక్తి అనుమానకరస్థితిలో మృతి చెందినట్లు కేసునమోదు చేసుకొని పోస్ట్ మార్టం నిమిత్తం ఆదోని ఆసుపత్రికి తరలించారు.కాగా మృతుడికి భార్య పద్మావతి, ఇద్దరు కుమారులు, ఒక కూతురు ఉన్నట్లు తెలిసింది. కోసిగిలో బెల్దార్ మెస్రి గా పనిచేస్తూ జీవనం గడిపే వడ్డే రాముడిది హత్యనా?,లేదా గుండెపోటు మరణమా? పోస్ట్ మార్టం రిపోర్ట్ అనంతరం నిజానిజాలు తెలిసే అవకాశం ఉంది.

## కురువలకు రాజకీయ పార్టీలు యంపీ, ఎమ్మెల్యే టికెట్లను కేటాయించాలి.

__-జగన్ మోహన్ రెడ్డి వైసీపీ రాబోవు లిస్ట్ లలో కురువలకు స్థానం కల్పించాలి.__

__-టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు జిల్లా పర్యటన సందర్భంగా కురువలకు యంపీ,ఎమ్మెల్యే స్థానాలను ప్రకటించాలి.__

__-కురువ, మదాసి కురువ,మదారి కురువ పొలిటికల్ జేఏసీ.__



విభారె న్యూస్ జనవరి 27 కర్నూలు...నగరంలోని స్థానిక బీసీ భవన్ లో కురువ,మదాసి కురువ/మదారి కురువ పొలిటికల్ జేఏసీ ఆధ్వర్యంలో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో జేఏసీ చైర్మన్ రవికుమార్,వైస్ చైర్మన్లు కురువ శ్రీనివాసరావు, కురువ బలరాం,మదాసి కురువ సుంకన్న,బత్తిన కిరణ్ కుమార్, మదాసి కురువ శివలింగం,సీజీ శివయ్య లు మాట్లాడుతూ కర్నూలు జిల్లాలో అతిపెద్ద సామాజిక వర్గాలలో ఒకటై,ప్రతి నియోజకవర్గంలో 35వేల నుండి 75వేల వరకు జిల్లా వ్యాప్తంగా నాలుగు లక్షల ఓటుబ్యాంకు కలిగిన కురువ,మదాసి కురువ/మదారి కురువ సామాజిక వర్గానికి రాజకీయ పార్టీలు కర్నూలు పార్లమెంట్ స్థానం,రెండు ఎమ్మెల్యే స్థానాలను కేటాయించాలని ప్రధానంగా వైసీపీ పార్టీ అధ్యక్షుడు ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఇప్పటికే తమ పార్టీ అభ్యర్థులను ప్రకటిస్తు లిస్టులను విడుదల చేస్తున్న నేపథ్యంలో కురువ,మదాసి కురువ,మదారి కురువ సామాజిక వర్గానికి చెందిన అభ్యర్థులు లిస్టులలో లేకపోవడం శోచనీయమని ముఖ్యమంత్రి, వైసీపీ పార్టీ అధినేత జగన్ మోహన్ రెడ్డి ఇకపైనా ప్రకటించే అభ్యర్థుల లిస్టులోనైన కురువ సామాజిక వర్గానికి చెందిన అభ్యర్థులు ఉండేలా చర్యలు తీసుకోవాలని కోరారు.తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు కర్నూలు జిల్లా పర్యటన సందర్భంగా కురువ సామాజిక వర్గానికి చెందిన అభ్యర్థులను యంపీ మరియు ఎమ్మెల్యే స్థానాలను ప్రకటించాలని కోరారు అలాగే వివిధ రాజకీయ పార్టీలు సైతం కురువ సామాజిక వర్గానికి రాజకీయ ప్రాధాన్యత కల్పించి న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు లేని పక్షంలో కురువలను రాజకీయ నిర్లక్ష్యానికి గురిచేసిన పార్టీలను చిత్తుచిత్తుగా ఓడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కురువ సురేంద్ర,కురువ పరుశురాముడు,కురువ మల్లప్ప తదితరులు పాల్గొన్నారు.

## మహిళా సాధికారతకు ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి కృషి



-విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి జనవరి 27 నంద్యాల పట్టణము నందు పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా) వారి ఆధ్వర్యములో 7, 9, 39, 8, 38 వార్డుల యందు సంబంధిత వార్డు కౌన్సిలర్ ల వారి అధ్యక్షతన వైయస్సార్ ఆసరా నాల్గవ విడత సంబరాలు నిర్వహించారు .ఈ సందర్భంగా కౌన్సిల్ సభ్యులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం 2019 ఎన్నికల నాటికి పొదుపు సంఘాల పేరిట మహిళలకు బ్యాంకుల్లో ఉన్న అప్పు మొత్తాన్ని ప్రభుత్వం చెల్లించేలా వైయస్సార్ ఆసరా పథకాన్ని చేపట్టారన్నారు,గత అసెంబ్లీ ఎన్నికల నాటికి పొదుపు సంఘాల మహిళల పేరిట బ్యాంకుల్లో రూ.25,571 కోట్ల అప్పు ఉందని, ఇప్పటికే మూడు విడతల్లో రూ.19,178, 17 కోట్లను ప్రభుత్వం జమ చేసిందని తెలిపారు,ఇప్పుడు జమ చేయనున్న మొత్తం కలిపితే నాలుగు విడతల్లో రూ.25,178.17 కోట్లను ప్రభుత్వం పొదుపు సంఘాల మహిళల ఖాతాల్లో జమ చేసినట్లు అవుతుందన్నారు. మహిళల జీవనోపాధి, ఆదాయ అవకాశాలకు ఈ డబ్బును వినియోగించుకునేలా ఆర్థికంగా ఎదిగాలనే మంచి ఆలోచనతో ఈ పథకాన్ని అమలు చేస్తున్నామని తెలిపారు,చేయూత- ఆసరా- సున్నా వడ్డీ పథకాలతో మహిళల ఆర్థికాభివృద్ధికి కృషి చేశామన్నారు,డ్వాక్రా మహిళలకు ఆసరా పథకం కింద అందజేస్తున్న సాయం ఉపయోగించుకోవడంపై ఎలాంటి షరతులు లేవని చెప్పారు. ఈ కార్యక్రమంలో సంబంధిత వార్డు కౌన్సిలర్ లు కలాం. శ్రీమతి దండే నాగమ్మ , శ్రీమతి వెంకట లక్ష్మమ్మ , శ్రీమతి సావిత్రమ్మ , శ్రీమతి తవ్ సిద్ , సంబంధిత వార్డు ఇంచార్జి లు, మెప్మా సి.ఎం.ఎం విజయ భాస్కర్ రెడ్డి , సి.ఓ లు ఆర్.పిలు మరియు సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## అన్ని కాలనీలను అభివృద్ధి చేస్తాం

మున్సిపల్ ఛైర్ పర్సన్ మాబున్నిసా





-విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి జనవరి 27-నంద్యాల పట్టణంలోని అన్ని కాలనీలను అభివృద్ధి చేస్తామని మున్సిపల్ చైర్ పర్సన్ మాబున్నీసా అన్నారు. పట్టణంలోని వైయస్ నగర్ లో శనివారం రూ.1కోటి 50లక్షలతో సీసీ రోడ్ల నిర్మాణానికి భూమిపూజ చేశారు. ఛైర్ పర్సన్ మాబున్నిసా మాట్లాడుతూ పట్టణంలో ప్రజలందరికీ మౌలిక సదుపాయాలు కల్పిస్తామన్నారు. ఎమ్మెల్యే శిల్పా రవి చంద్ర కిషోర్ రెడ్డి సహకారంతో అన్ని కాలనీల్లో డ్రైనేజీ, వీధి దీపాలు, మంచి నీటి సౌకర్యం కల్పిస్తామని చెప్పారు. కార్యక్ర మంలో మున్సిపల్ డీఈలు మదు కుమార్. శ్రీనివాస్ రెడ్డి. ఎఇ హిమబిందు , వార్డు కౌన్సిలర్ సావిత్రమ్మ. వైసీపీ ఇన్ చార్జ్ రమణ. సచివాలయ సిబ్బంది. వైయస్ ఆర్ పార్టీ నాయకులు కార్యకర్తలు , తదిత రులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న కులగణన



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి జనవరి 27-నంద్యాల పట్టణంలో కొనసాగుతున్న కులగణన సర్వే ను శనివారం టెక్కే. బాలాజీ కాంప్లెక్స్. సచివాలయాలను మున్సిపల్ కమిషనర్ రవి చంద్రా రెడ్డి. అసిస్టెంట్ కమిషనర్ వెంకట దాస్ పరిశీలించారు . కులగణన గురించి సచివాలయ సిబ్బంది కి తగు సూచనలు చేశారు. మరింత వేగంగా కులగణన సర్వే సాగాలని సూచించారు.

## బిజెపి కార్యకర్తకు ఆక్సిడెంట్-- పరామర్శించిన అభిరుచి మదు



విభారెన్యూస్ నంద్యాల మా ప్రతినిధి జనవరి 27-నంద్యాల మండలం గుంతనాల గ్రామ నివాసి ఆనందరావుకు బైక్ ఆక్సిడెంట్ జరిగింది. శనివారం గుంతనాల గ్రామానికి అభిరుచి మదు వెళ్లి ఆనందరావు ను పరామర్శించారు. . భారతీయ జనతా పార్టీ నంద్యాల అసెంబ్లీ కన్వీనర్ అభిరుచి మదు మాట్లాడుతూ మా కార్యకర్త కు ఆక్సిడెంట్ జరిగిన విషయం తెలియగానే గుంతనాలకు వెళ్లానని తెలిపారు. ఏదైనా అవసరమైన నన్ను సంప్రదించాలని కుటుంబ సభ్యులకు ధైర్యంగా ఉండాలని కోరారు .ఆయన వెంట పలువురు బిజెపి నాయకులు ఉన్నారు.

## ఘనంగా శ్రీ నీలకంఠేశ్వర స్వామి రథోత్సవం....

విభారె న్యూస్ జనవరి 27 ఎమ్మిగనూరు..ఎమ్మిగనూరులో శంభో శంకరుడి మహా రథోత్సవానికి సర్వం సిద్ధమైంది. తేరుబజారులోని మైదానంలో శనివారం సాయంత్రం ఆరు గంటలకు శ్రీ నీలకంఠేశ్వర స్వామి రథంపై కొలువుదీరి భక్తులకు దర్శనమిచ్చారు. ఇతర రాష్ట్రాల నుండి కూడా వేలాది జనం హాజరవుతుండడంతో భక్తులు ఇబ్బందిపడకుండా అన్ని ఏర్పాట్లు ఎం లీ స్ అధికారులు పూర్తి చేశారు. శనివారము ఉద యం స్వామిని వెండి అభరణాలతో అలంకరించి రుద్రాభిషేకం, కుంకుమార్చన చేసారు.



EDITED, PRINTED,PUBLISHED AND OWNED BY AVULA VIJAYA BHASKARA REDDY PRINTED AT SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2,OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL- 518 001. ANDHRA PRADESH. PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY,7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190